“ఒక మనిషి ఉండేవాడు. అతడు ప్రజలకు అప్పులు ఇస్తూ ఉండేవాడు. అతడు తన సేవకునితో ఇలా అనేవాడు ‘నీవు (అప్పులు వసూలు చేసే టప్పుడు) పేదరికంలో ఉన్నవాని దగ్గరకు వెళితే, అతడి అప్పును ఉపేక్షించు. బహుశా అల్లాహ్ మన పాపాలను ఉపేక్షించవచ్చు (చూసీ చూడనట్లు వదిలివేయవచ్చు)

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: “ఒక మనిషి ఉండేవాడు. అతడు ప్రజలకు అప్పులు ఇస్తూ ఉండేవాడు. అతడు తన సేవకునితో ఇలా అనేవాడు ‘నీవు (అప్పులు వసూలు చేసే టప్పుడు) పేదరికంలో ఉన్నవాని
దగ్గరకు వెళితే, అతడి అప్పును ఉపేక్షించు. బహుశా అల్లాహ్ మన పాపాలను ఉపేక్షించవచ్చు (చూసీ చూడనట్లు వదిలివేయవచ్చు). (చనిపోయిన) తరువాత అతడు అల్లాహ్ ను కలిసినపుడు, అల్లాహ్ అతడి పాపాలను ఉపేక్షించి ఉంటాడు". [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో – తరుచూ ప్రజలకు అప్పులు ఇచ్చే వాని గురించి లేదా అరువు మీద ప్రజలకు సరుకులు అమ్మే వాని గురించి తెలియ జేస్తున్నారు. ఆ వ్యక్తి, అప్పులను వసూలు చేయుటకు వెళ్ళే తన సేవకునితో ఇలా అనేవాడు: ‘ఒకవేళ నీవు అప్పు తీసుకున్న వ్యక్తి వద్దకు వెళితే, తాను తీసుకున్న అప్పు తీర్చడానికి అతని వద్ద ఏమీ లేకపోయినట్లయితే, దాని గురించి కఠినంగా అడుగకు, అతడికి ఇంకా సమయం ఇవ్వడం ద్వారా, చూసీ చూడనట్లు వ్యవహరించు’. ‘లేదా (అతడు తీర్చవలసిన అప్పులో) అతడివద్ద ఇవ్వడానికి ఎంత ఉంటుందో అంతే తీసుకో, ఒకవేళ అందులో ఏదైనా లోపం ఉన్నా సరే’. అది అతని ఇచ్ఛ మరియు అల్లాహ్ తనను కూడా చూసీ చూడనట్లు వదిలివేస్తాడని మరియు తన పాపాలను క్షమిస్తాడని ఆశ. అతడు చనిపోయినపుడు అల్లాహ్ అతడిని క్షమించినాడు, అతడి పాపాలను చూసీచూడనట్లు వదిలి వేసినాడు.

http://www.sunnah.global/hadeeth/te/show/3753